ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...
Evening Edition
నల్లగొండ | సంపుటి : 10 | సంచిక : 258 | సోమవారం | 14 జులై 2025 | పేజీలు : 04 వెల ₹5



## దేశంలోనే రామోజీ ఫిల్మ్ సిటీకి ప్రత్యేక స్థానం

శ్రీమద్భాగవతం-పార్ట్ 1 చిత్రీ కరణ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



# ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్షాల కళ్ళల్లో నిప్పులు

సాగర్,శ్రీశైలం ,మూసీ ప్రాజెక్టులతో నల్గొండ రైతులకు నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదు

గోదావరి జలాలు మూడు రోజులలో తీసుకవస్తానంటే గ్లాస్‌లో సోడా కలిపినట్లు

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కా ర్యకర్తల్ని గెలిపించే బాధ్యత మాది

రైతులకు బోనస్, సన్నబియ్యం, భరోసా, రుణ మాఫీ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం

నల్గొండ జిల్లాలో ఒక గంజాయి మొక్క ఉంది వచ్చే ఎన్నికల్లో పీకే యాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మె జారిటీతో పార్టీని గెలిపియించాలి

తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

### ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సుభిక్షంగా ఉండాలనే సన్నబియ్యం



**తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి గుక్కెడు ముద్ద పెట్టా లని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షా పులు తెరవలేదని, బెల్ట్ షాపులు తె రిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు.**

**ప్రజా దీవెన, సూర్యాపేట:** రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే ఓర్వలేక తమ ప్ర భుత్వంపై , మాపై ప్రతిపక్షాలు వి మర్శలు చేస్తూ కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం సాయం త్రం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమా న్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అదే సందర్భంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప న, రూ.34.20 కోట్ల విలువైన పను లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని, బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్‌కార్డు

మిగతా 2 లో

### కాలం కానే కాదు
# హస్తం సర్కారే కాటేస్తోంది

రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాటం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో కాలంకాటేయడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాటేస్తున్నదని, కరువు కాటేయడం లేదు, కాలువల్లో నీళ్లు పారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ తీ వ్రస్థాయిలో మండిపడ్డారు. కాళేశ్వ రం ప్రాజెక్టు నీటిని ఎత్తి పోయకుం డా ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో రైతు ల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని, ఈ క్రమంలో కాలువల్లో నీటికి బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ను నిర్లక్ష్యం చేస్తూ వ్యవసా య రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివే సిందని తీవ్ర విమర్శలు గుప్పించా రు. బీఆర్ఎస్

మిగతా 2 లో

## మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

సంక్షేమ పథకాలు అందాల్సింది పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్‌రావు



04



## త్వరలో తెలంగాణ పోషకాహార పగడ్బందీ ప్రణాళిక

పోషకాహార తెలంగాణ నిర్మాణమే ప్రధాన లక్ష్యం

02

సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగా ణ సుసాధ్యం

భాగస్వామ్య పక్షాల రాష్ట్రస్థాయి సమావేశంలో స్పష్టం చేసిన మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీత క్క



## పంచాయతీరాజ్ చట్టంప్రకారమే బీసీ రిజర్వేషన్లు

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

.. వివరాలు 2లో



## దేవరకొండ ఆశ్రమ పాఠశాలలో విషాహారం

విరేచనాలు, కడుపునొప్పితో విద్యార్థినులకు అస్వస్థత

దేవరకొండ, తూర్పుపల్లి హా స్పిటళ్లకు తరలింపు

.. వివరాలు 3లో

# బీఆర్ఎస్ వల్లే నదీజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం



కేటీఆర్, హరీశ్ లకు కాంగ్రెస్‌పై బురదజల్లే ఒకేపని

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రజా దీవెన, ఖమ్మం: రాష్ట్రంలో ప దేండ్ల పాటు అధికారంలో ఉన్న బీ ఆర్ఎస్ చేసిన తప్పుల వల్లే నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని డిప్యూటీ సీఎం భ ట్టి విక్రమార్క ఆరోపించారు. దాన్ని తమ ప్రభుత్వం ప్రస్తుతం సరిదిద్దు తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు లకు బురదజల్లే పని చేస్తున్నారని విమర్శించారు.ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం నుం చి సాగర్ ఆయకట్టుకు మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి నీటి ని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంట్, వ్య వసాయం, బహుళార్ధ సాధక ప్రా జెక్టులు అన్నారు. ధనిక రాష్ట్రంగా 2014లో టీఆర్ఎస్ కు ప్రభుత్వా న్ని అప్పజెబితే ప్రజలకు అన్యా యం చేసిందన్నారు. గోదావరి, కృ ష్ణా బేసిన్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగేలా ఆ పార్టీ వ్యవహరించింద న్నారు. సాగర్ లెఫ్ట్ కెనాల్లో శ్రీశైలం పైన రోజుకు 11 టీఎంసీలు డ్రా చేసుకునేలా ఏపీ ప్రభుత్వం లిఫ్ట్ క డుతుంటే అడ్డుకోలేదన్నారు. జూ రాల, నెట్టెంపాడు, కొడంగల్ లిఫ్టుల ద్వారా ఎక్కువ నీటిని ఉపయోగిం చుకునేలా తమ ప్రభుత్వం పని చే స్తుందని చెప్పారు. వచ్చే నాలుగు రోజులో నీరు విడుదల... గతేడాది భారీగా వర దల కారణంగా కొట్టుకుపోయిన మె యిన్ కెనాల్, డిస్ట్రిబ్యూటరీలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తె లిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కు ల నీటిని విడుదల చేశామని, నా లుగు రోజుల్లో పూర్తి స్థాయిలో రిలీ జ్ చేస్తామని చెప్పారు. కృష్ణా బేసిన్ కు ఈ ఏడాది 15 రోజుల ముందే వ రద నీరు వచ్చిందన్నారు.

## తెలంగాణలో పుష్కలంగా వర్షాలు

మహమ్మారి,అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి

భవిష్యవాణిని వినిపించిన స్వర్ణలత

జంట నగరాల్లోని సికింద్రాబాద్‌లో శ్రీ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో బోనాల జాతర అత్యంత వైభవంగా కొనసాగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.



02

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో మరణ మృదంగం

20 నెలల పాలనలో 93 మంది విద్యార్థుల మృతి

స్వయంగా మానిటర్ చేస్తానన్న సీఎం మాటలు నీటి మూటలు

మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

**ప్రజా దీవెన హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని , 20 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో 93 మంది గురుకులాల విద్యార్థులు మృత్యువాత పడ్డారని మాజీమంత్రి హరీష్ రావు ఆందోళన

మిగతా 2 లో



# ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్షాల కళ్ళల్లో నిప్పులు







మొదటి పేజీ తరువాయి

అంటే పేదవారి ఆత్మగౌరవం గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన 18 నెలల కాలంలోనే రూ. 6,500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

### కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది...

కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్ లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు, పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు, నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3.58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95.56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశంలోనే రామోజీ ఫిల్మ్ సిటీకి ప్రత్యేకస్థానం



**ప్రజా దీవెన, హైదరాబాద్:** హైదరాబాద్ ఫిల్మ్ సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ తెలంగాణకు గర్వకారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీని ఎంతో అద్భుతంగా నిర్మించారని ప్రశంసించారు. తాను యూనివర్సల్ స్టూడియోను చూడలేదని, కానీ రామోజీ ఫిల్మ్ సిటీ మాత్రం దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అని కొనియాడారు. రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్ 1' చిత్రీకరణ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. సాగర్ పిక్చర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని వ్యాఖ్యానించారు. రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నలభై ఏళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైందని, కరోనా సమయంలో మళ్లీ ఆ సీరియల్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు. 2035 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలని సంకల్పించామని ముఖ్యమంత్రి అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందుకోసం విజన్ 2047 డాక్యుమెంట్ సిద్ధం చేసుకున్నామని, అందులో సినిమా రంగానికి ప్రత్యేక అధ్యాయం ఉందని వెల్లడించారు. రామానంద్ సాగర్ నాడు తీసిన 'రామాయణం' సీరియల్ ఎంతటి విజయం సాధించిందో, ఇప్పుడు శ్రీమద్భాగవతం కూడా అంతే విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద కుమార్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలం కానేకాదు హస్తం సర్కారే కాటేస్తోంది



మొదటి పేజీ తరువాయి

పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 600 మీటర్ల ఎత్తున నీటిని ఎత్తిపోసి, 450కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్ పహాడ్ మండలంలోని రావిచెరువు వరకు నీరు చేరిందని, రైతుల పొలాలను తడిమిందని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయకపోవడం, కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తిపోయకపోవడం వల్ల రైతులకు సాగు నీరు అందడం లేదని కేటీఆర్ ఆరోపించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద 2001లో పూర్తైన కాకతీయ వరద కాలువ, బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా 153కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు నీరు చేరిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ఆ నీరు అందడం లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం పండగలా మారిందని, కానీ కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో రైతులు తిరిగి సంక్షోభంలోకి నెట్టబడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రైతు భరోసా స్కీమ్ పై ఆంక్షలు విధించడం. రూ.2 లక్షల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చకపోవడం, మరియు నీటిపారుదల సౌకర్యాలను అందించకపోవడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆయన విమర్శించారు. అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేసి, నీటిని ఆంధ్రప్రదేశ్ కు మళ్లించడం ద్వారా తెలంగాణ రైతుల పొలాలను ఎండిపోయేలా చేసిందని కేటీఆర్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులను విస్మరించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కక్షగట్టి నీటిని ఆంధ్రప్రదేశ్ కు వదిలేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయంపై కక్షగట్టి రైతులకు శిక్ష విధిస్తోందని, దీన్ని బీఆర్ఎస్ ఎదుర్కొంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతామని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో పుష్కలంగా వర్షాలు



**ప్రజా దీవెన, హైదరాబాద్:** జంట నగరాల్లోని సికింద్రాబాద్ లో శ్రీ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో బోనాల జాతర అత్యంత వైభవంగా కొనసాగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆషాఢమాసంలో జరిగే ఈ జాతరలో భక్తులు పట్టు చీరలు. నగలతో అలంకరించుకొని, తలపై బోనాలు మోస్తూ అమ్మవారికి సమర్పించారు. జాతర లో భాగంగా సోమవారం భక్తురాలు మాతంగి స్వర్ణలత రంగం భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వర్ణలత తనభవిష్యవాణిలో నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. అయితే నా పూజలు సక్రమంగా జరపకపోతే రక్తం కక్కుకొని మరణాలు సంభవిస్తాయి. రక్త బలి ఇవ్వడం లేదని, దీని వల్ల మరణాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మహమ్మారి, అగ్నిప్రమాదాలు సంభవించవచ్చని. ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు నాకు పూజలు, సాకపోసి ఆనంద పరచాలి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుందని ఆమె తెలిపారు. అమ్మవారి రూపాన్ని ప్రతిష్ఠించడానికి కూడా అడ్డంకులు ఉన్నాయని పేర్కొన్నారు. జాతరలో భాగంగా రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, ఫలహార బండ్ల ఊరేగింపు జరిగాయి. ఈ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని, స్త్రీ శక్తిని, భక్తిని ప్రతిబింబిస్తాయి. రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు.

## పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లు

### రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**ప్రజా దీవెన, హైదరాబాద్:** పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లు పై శాసన సభ లేనప్పుడు ఆర్డినెన్స్ తీసుకొచ్చే రైట్ ప్రభుత్వానికి ఉందన్నారు. ఆర్డినెన్స్ కు అసెంబ్లీకి సంబంధం లేదని అన్నారు. బీజేపీ ఎంపీ, ఓబీసీ నేత లక్ష్మణ్ కు ఉన్న అనుమానాలేంటని ప్రశ్నించారు. సోమవారం గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం చేపించి 9వ షెడ్యూల్ లో పెట్టించాలన్నారు. బీజేపీ బీసీల పార్టీ కాదని, బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్షుడిగా తొలగించి కిషన్ రెడ్డికి అప్పగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. రిజర్వేషన్లకు ఎవరైనా అడ్డు పడితే కాపాడుకునే బాధ్యత బీసీ మేధావులు, నేతలదని అన్నారు. బీసీబిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి మంత్రివర్గాన్ని, అఖిలపక్షాన్ని తీసుకెళ్లేందుకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారని గుర్తు చేశారు. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు కుల సంఘాలన్నీ ఒక్కటయ్యాయని అన్నారు. బలహీన వర్గాల కోసమే కాంగ్రెస్ స్పష్టమైన విధానం తీసుకుందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు అని న్యాయస్థానం చెప్పిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రవేశ పెట్టిన బిల్లును గవర్నర్ ఆమోదించిన బీసీ బిల్లును రాష్ట్ర పతి ఆమోదించాలని రిక్వెస్ట్ చేస్తున్నామని పొన్నం అన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడి అంశాన్ని మీడియా ప్రస్తావించగా మహిళల పట్ల మల్లన్న వ్యాఖ్యలు తప్పని అన్నారు. తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై జాగృతి కార్యకర్తల దాడిని కూడా మంత్రి ఈ సందర్భంగా తప్పుపట్టారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో మరణమృదంగం



మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. హన్మకొండ ధర్మసాగర్ మండలం కరుణాపురం మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల కళాశాలలో విద్యార్థి మృతి చెందిందని, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుప్రాన్ పేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని, క్రమంలో తాజాగా నల్గొండ జిల్లా దేవరకొండ ఎస్టీ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్, 15 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని తెలిపారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం బీసీ గురుకులంలో పురుగులన్నం మాకొద్దు అంటూ రోడ్డెక్కిన విద్యార్థులు ఇలా ఒక్కో గురుకులంలో వరుస సంఘటన జరుగుతున్నప్పటికీ గురుకులాల్లో జరుగుతున్న మరణ మృదంగానికి ఎవరు బాధ్యులు రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. గురుకులాల ఖ్యాతి నానాటికి దిగజారుతున్నదంటే దానికి కారకులు ఎవరు రేవంత్ రెడ్డి , విద్యార్థులకు కడుపు నిండా అన్నం కూడా పెట్ట లేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా అని ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని వ్యాఖ్యానించారు.

హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నది. గురుకులాలపై స్వయంగా తానే మానిటరింగ్ చేస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించి నెలలు గడుస్తున్నా గురుకులాల దుస్థితి మాత్రం మారలేదు. విద్యాసంవత్సరం మొదలైందంటే పిల్లలు బడికి వెళ్లి చదువుకుంటారని సంబుర పడాల్సింది పోయి, వారి ప్రాణాల గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి తల్లిదండ్రులకు వచ్చింది.

గురుకులాల్లో వరుసగా చనిపోతున్న విద్యార్థుల వార్తలు విని ఊళ్లలోని తల్లిదండ్రులు భయపడుతున్నారు. 20నెలల కాంగ్రెస్ పాలనలో 93 మంది విద్యార్థులు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ, నేడు దిక్కుతోచని స్థితికి చేరింది. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలకు మెస్ చార్జీలను చెల్లించేందుకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికి ఏడాది గడిచింది తప్ప అమలు జరగలేదు. ఉడకని అన్నం, నీళ్ళ చారు, నాణ్యత లేని పప్పు తినకలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక గుడ్లు, పండ్లు విద్యార్థులు అందించని పరిస్థితి. ఇంకెన్ని రోజులు విద్యార్థులు పస్తులుండాలి, ఇంకెన్ని రోజులు గొడ్డు కారం అన్నం తిని కడుపు నింపుకోవాలి. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఫుడ్ పాయిజన్ నిరోధించాలని, ఆత్మహత్యలు జరగకుండా తక్షణం చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

## మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం



**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే**

**సంక్షేమ పథకాలు అందాల్సింది పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాదు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్‌రావు**

**ప్రజా దీవెన, నల్గొండ టౌన్:** కాంగ్రెసు పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కితెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించారు.. తెలంగాణ రాష్ట్రంలో మతపరమైన రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో కల్పించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటి పర్యటన నల్గొండ జిల్లా నుండే ప్రారంభించారు నల్గొండ జిల్లా నేను పుట్టిన జిల్లా అని ఉద్యమాలకు నిలయం నా నల్గొండ జిల్లా అని కొనియాడారు.. నల్గొండ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా యన్. రామచంద్ర రావు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు గత ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలో ఉండి ప్రజలను ఏ విధంగా అయితే మోసం చేసిందో ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా మోసం చేస్తుంది అని ధ్వజమెత్తారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ నుండి పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు.. కష్టపడితే విజయం బీజేపీ పార్టీదే నని తెలిపారు, గతంలో ఒక్క యం ఎల్ ఏ వున్న బిజేపీ పార్టీకి నేడు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు,ఎనమిది మంది ఎంపీలు గెలిచారు..ముగ్గురు శాసన మండలి సభ్యులు గెలిపించుకున్నారు అని అన్నారు.. తెలంగాణలో బీజేపీ పార్టీకి మంచి పరిస్థితిలు ఉన్నాయి అని తెలిపారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని అమలుపర్చలేక విఫలమైంది అని ఎద్దేవ చేశారు హామీలను అమలు చేయలేని ప్రభుత్వంపై పోరాడాలి అని ప్రజలు ,కార్యకర్తలు రోడ్ ల మీదకు వచ్చి ప్రభుత్వంపై పోరాడాలి అప్పుడే కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా పోయింది అని అన్నారు అవినీతి ప్రభుత్వముకు స్వస్థి చెప్పాలి అని అన్నారు.. రాష్ట్రంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృధి చేయడం లేదనీ విమర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులను దుర్వినియగం చేస్తూ ప్రజలను తప్పుదారు పట్టిస్తున్నారు అని విమర్శించారు కేంద్రం నుండి వచ్చే నిధుల గురించి ప్రజలకు తెలియపర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంకు కోరారు రాష్ట్రంలో బియ్యం ఇస్తుంది మోదీ ప్రభుత్వం కాదా అని నేను రేవంత్ రెడ్డిని అడుగుతున్నాను,గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్రం కాదా అని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను అడుగుతున్నాను రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రైతులతో చెలగాటం ఆడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ,రైతులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు బంధుకు ఎగనామం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతురుణ మాఫీనీ పూర్తి స్థాయిలో అమలు పరచకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు .. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీనీ నిద్రపోనియం,మేము కూడా నిద్రపోము అని రామచందర్ రావు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.. ఈ కార్యక్రమంలో యం ఎల్ సి అంజిరెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం సునీతా రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యామ్ సుందర్,బిజెపి నాయకులు పిల్లి రామరాజు యాదవ్,దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,చింత సాంబమూర్తి,గోలి మధుసూదన్ రెడ్డి,వీరెల్లి చంద్రశేఖర్,కట్ట సుధాకర్ రెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, బీజేపీ నాయకులు బండారు ప్రసాద్ ,బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతీ కార్యకర్త కార్యోన్ముఖులు కావాలి

**ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి**



**శాలిగౌరారం :** కాంగ్రెస్ పార్టీని ఇంకా మరింతంగా పటిష్ట పరచడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన బండారు ధనుంజయ్, గుడిపాటి పరమేష్ లు మరి కొంతమంది ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి కండువాలను కప్పి పార్టీలోకి కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి మండల కాంగ్రెస్ నాయకులు ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా పనిచేయాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# నైపుణ్యాలతోనే నేటి తరానికి మెరుగైన ఉపాధి అవకాశాలు

**ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్**



**ప్రజా దీవెన, నల్లగొండ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్కిల్ డె వలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో కాంపేటస్ ఫార్మా ట్రైనింగ్ సెంటర్, హైదరాబాద్ వారి సహకారంతో ఫా ర్మా మరియు లైఫ్ సైన్సెస్ రంగాల తీరుతెన్నులు మరియు ఉపాధి అ వకాశాలపై విద్యార్థులకు అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఉ పకులపతి ఆచార్య కాజా అ ల్తాఫ్ హుస్సేన్ మాట్లాడారు. నేటి తరానికి నైపుణ్యాలు ప్రామా ణికమని, వారికే మెరుగైన ఉపాధి అవకాశాలు సాధ్యమని అన్నారు. నిత్య విద్యార్థులుగా మెరుగుపరు చుకుంటూ మేలైన అవకాశాలను దక్కించుకోవాలని కోరారు. కాంపి టస్ సంస్థ ప్రతినిధి ఆర్ ఎన్ దీపక్ వర్మ మాట్లాడుతూ నేడు ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ రంగాలలో ఉ పాధి అవకాశాలు, జీవన నైపు ణ్యాలు, ఇంటర్వ్యూ విధానంను విద్యార్థులకు వివరించారు. ఈ కా ర్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సి పల్ డా ప్రేమ్సాగర్, స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ డైరెక్టర్ డా తిరుమ ల, కోఆర్డినేటర్ డా అభిలాష, తది తర అధ్యాపకులు, బయోటెక్నా లజీ, బయో కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫార్మా, బాటని విద్యార్థు లు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది: ఎంఈఓ



**ప్రజా దీవెన, కోదాడ:** ఎంపీపీ ఆజాద్ నగర్ జి పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది అని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీమ్ షరీఫ్అన్నారు సోమవారం పట్టణంలోని స్థానిక ఆజాద్ నగర్ జి పాఠశాల ఆవరణలో దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాజీ వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్ దాతలు పిడతల శంకర్ పాల్గొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలడుగు వరమ్మ ,మండల విద్యాధికారిని దాతలను సాలువలతో పూల బోకేలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని అలాగే ప్రభుత్వం కల్పిస్తున కంప్యూటర్ విద్య ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్నం భోజనం లాంటి అవకాశాలను కల్పిస్తున్నారని దీనిని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని తెలిపారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ, మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు పాఠశాల అభివృద్ధిలో ఎంఈఓ గారి సహకారం ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని తెలిపారు దాతలు పిడతల శంకర్ దండాల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు డైరీలు, బెల్ట్ లు ఐడి కార్డులు అందజేశారు అలాగే మాజీ వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ పాఠశాలకు మైక్ సౌండ్ సిస్టం ని కుర్చీలు అందజేశారని కోదాడ గ్రామానికి చెందిన పిడతల శ్రీను పాఠశాలకు టేబుల్ కుర్చీలు అందజేశారనందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గంగాభవాని, ఎం స్వరూప, వి కవిత ,బి సుజాత ,కే పరంజ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గౌడ సంఘం నాయకుల బైండోవర్



**శాలిగౌరారం :** తిరుమలగిరి మండల కేంద్ర లో నిర్వహించే నూతన రేషన్ కార్డు ల పంపిణి చేయడానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను అడ్డుకుంటారని నేపథ్యం ముందుస్తూ గా శాలిగౌరారం లో గౌడ సంఘం నాయకులను పోలీసులు బైండొవర్ చేశారు. పెండింగ్ లో ఉన్న గీతకార్మికుల ఎక్స్ గ్రేషియో లు విడుదల చేయాలనీ, అదే విదంగా కాటమ య్య రక్ష కిట్టులు పంపిణి చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం పిలుపు మేరకు రేవంత్ రెడ్డి సభలో నిరసన తెలపడానికి వెళ్తున్నారని తెలుసుకున్న పోలీసులు శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంభం నర్సింహా గౌడ్, గౌడ యువజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల సురేష్ గౌడ్ లను శాలిగౌరారం పోలుసులు ముందస్తు బైండొవర్ చేశారు..

# గోపా జిల్లా జాయింట్ సెక్రెటరీగా రంగు ముత్యంరాజు గౌడ్



**శాలిగౌరారం :** గౌడ ఆఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) నల్లగొండ జిల్లా సంయుక్త కార్యదర్శి గా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రంగు ముత్యంరాజు గౌడ్ ఎన్నికైన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రం లోని గౌడ విద్యార్థి హాస్టల్ లో గోపా జిల్లా సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశం లో గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ సమక్షంలో కమిటీ ఎన్నుకున్నారు. రంగు ముత్యంరాజు గౌడ్ జై గౌడ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులుగా, జర్నలిస్ట్ గా పనిచేస్తూ పలు సమాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మబిక్షం, సర్దార్ సర్వాయి పాపన్న ల స్ఫూర్తితో గౌడ జాతి ఐక్యత కోసం పనిచేస్తామన్నారు. గోపా ద్వారా జిల్లాలో గౌడ జాతి మొత్తాన్ని ఒకే గొడుగు కిందకి తీసుకుని వస్తామని, గోపా ద్వారా గౌడ జాతి, రాజకీయం గా బలపడే విదంగా వారి అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించినా రాష్ట్ర అధ్యక్షులు, బండి సాయన్న గౌడ్, ఎల్మకంటి మీరయ్య గౌడ్, నకిరేకంటి కాషయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు దొంతురి సైదులు గౌడ్, గోపా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో తెలంగాణ పోషకాహార పగడ్బందీ ప్రణాళిక

**పోషకాహార తెలంగాణ నిర్మాణమే ప్రధాన లక్ష్యం**

**సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగా ణ సుసాధ్యం**

**భాగస్వామ్య పక్షాల రాష్ట్రస్థాయి సమావేశంలో స్పష్టం చేసిన మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీత క్క**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** పోష కాహార తెలంగాణ నిర్మాణమే ల క్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మో డ్ లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తె లంగాణ నిర్మాణంలో అందరూ పా లు పంచుకోవాలని పిలుపునిచ్చా రు. సమిష్టి కృషిలోనే పౌష్టిక తెలం గాణ సాధ్య పడుతుందని తెలిపా రు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలం గాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలం గాణ రైజింగ్ – 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవ లను మరింత మెరుగుపరుస్తామ న్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అం గన్వాడి సేవల బలోపేతం, చిన్నా రుల్లో పోషకాహార మెరుగుదల, మ హిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రా ష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలో ని టూరిజం ప్లాజా వేదికగా సోమ వారం ఘనంగా జరిగింది. ఈ స మావేశానికి మంత్రి సీతక్క అ ధ్య క్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పని చేస్తున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆ ఫ్ న్యూట్రిషన్ (%చీ×చీ%), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టీఆర్‌ఐ (మైసూర్), ఎయి మ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్ర భుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభా రతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు, పోషకాహారం అందించడం లో లైన్ డిపార్ట్ మెంట్లుగా వ్యవహ రిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సి విల్ సప్లైస్, విద్యా శాఖ, టీజీ ఫు డ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉ న్నతాధికారులు పాల్గోని తమ వి లువైన అభిప్రాయలు తెలియ చేశా రు. వారి అభిప్రాయలను, అనుభ వాలను, ఆలోచనలను ఆసక్తిగా వి న్న మంత్రి సీతక్క వారి సూచన లతో "తెలంగాణ పోషకాహార ప్ర ణాళిక" రూపొందిస్తామని ప్రక టించారు.

అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కి శోర బాలికలకు పోషకాలతో కూడి న పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారా నికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అంది స్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. పోషకాహార తెలం గాణ నిర్మాణం దిశగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. ని పుణుల అభిప్రాయాలను, అనుభ వాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందిం చి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివ రించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేం ద్రాల సేవల్లో తీసుకొచ్చిన మా ర్పు లను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పో షకాలున్న కోడిగుడ్డు సర ఫరాను ని లపి వేయగా తెలంగాణ లో చిన్నా రులు, గర్భిణీలు, బాలింతలు, కౌ మార బాలికలకు పోషకాహారం అం దించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిపు ణుల సలహమేరకు అన్ని వయసు ల వారికి పౌష్టికాహరం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముం దజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడు తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్య లు చేపట్టినట్లు వెల్లడించారు. పోషకాహార లోపాన్ని అధిగమిం చేందుకు విస్తృత స్థాయిలో అవగా హన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థ లు, మహిళా స్వయం సహయక బృందాల సహకారాన్ని తీసుకుంటా మన్నారు. అంగన్వాడీలపై తల్లిదం డ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పా రు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్స హించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జె ప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జెన్ ఎన్ టీ యూ వంటి సంస్థలు మోడల్స్ సి ద్ధం చేస్తున్నట్లు తెలిపారు. హైదరా బాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహరం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నా రు. వారానికి కనీసం రెండు సార్లు అ యా ప్రాంతాల్లో పోషకాహారన్ని అం దిస్తామని తెలిపారు. ఇక అంగ న్వాడీ కేంద్రాలను దత్తత తీసుకు నేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆస క్తిని తెలిపిన నేపథ్యంలో అవసర మైన ప్రోత్సాహక చర్యలు తీసుకుం టామని వెల్లడించారు. ఆరోగ్యవం తమైన తెలంగాణ నిర్మాణానికి ఆ రోగ్యవంతమైన చిన్నారులే కీలక మన్నారు. అందుకే అంగన్వాడి కేం ద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించా లని మంత్రి సీతక్క పిలుపునిచ్చా రు. అంగన్వాడి సిబ్బంది స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తే ఫలితాలు మెరు గ్గా వస్తాయని పేర్కొన్నారు. పోషన్ వాటికలో భాగంగా సీ డ్స్ కిట్ ఆవిష్కరణ మంత్రి సీ తక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కా ర్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొ రేషన్ ద్వారా ఆరు రకాల కూరగా యల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరిం చారు. మొదటి విడతలో 4,500 అంగన్వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు పే ర్కొన్నారు. వీటిలో పాలకూర, తో టకూర, మెంతికూర, టమాట, వం కాయ, బెండకాయ విత్తనాలు ఉ న్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వీటి ని పెంచి లబ్దిదారులకు వండి పెట్టే లా చర్యలు తీసుకుంటామన్నారు.

అంగన్ వాడీ సేవల బలోపేతం కో సం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి సీతక్క తో పా టు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ. సృజన, తెలంగాణ ఫుడ్ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పీ ఆర్ అడిషనల్ డైరెక్టర్ డీ ఎస్ జగ న్, ఇతర శాఖల ఉన్నతాధి కారు లు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతి నిదులు పాల్గోన్నారు.

# మండల ప్రత్యేకాధికారులు కెజిబివిలు, పాఠశాలలను సందర్శించాలి



**విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**


**తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలి**

**భవిత కేంద్రాల మెటీరియల్ స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం వాతావరణం వేసవి లాగ ఉన్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, మండల విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ సిబ్బందిని కోరారు. మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో సంతకం చేయాలని చెప్పారు. అనంతరం పరిశ్రమలు, వాణిజ్య శాఖ (డి ఈఈ టి) ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కాగా ఈ సోమవారం మొత్తం 138 ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు 82 జిల్లా అధికారులకు 56 వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# అన్నమయ్య జిల్లాలో తెల్లవారుజామున తెల్లారిన కూలీల బతుకులు



**ప్రజా దీవెన, అన్నమయ్య జిల్లా:** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. సోమవారం తెల్లవారుజా మున లారీ బోల్తా పడడంతో కూ లీల బతుకులు తెల్లారాయి. అ త్యంత ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారు. ఈ అత్యంత హృదయ విదారక ఘట న అన్నమయ్య జిల్లాలోని రెడ్డి పల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడు తో వెళ్తున్న సమయంలో లారీ అదు పు తప్పి చెరవుకట్టపై బోల్తా పడిం ది. లారీ బోల్తా పడటంతో 10 మం ది కూలీలకు తీవ్రగాయాలు అ య్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యు లు వారి పరిస్థితిని సమీక్షించి చికి త్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, న లుగురు పురుషులు ఉన్నారు. మృ తులు సబ్బరత్నమ్మ(45), చిట్టెమ్మ (25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బమ్మ(37) గజ్జల రమణ(42), మణిచంద్ర(38), గజ్జ ల దర్గయ్య(32), గజ్జల శీను(33) లుగా గుర్తించారు. మృతులు రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట వా సులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం యావత్తు విషాద ఛా యలు అలుముకున్నాయి. సమాచారం అందగానే ప్రమాద స్థ లానికి చేరుకున్న పోలీసులు సహా యక చర్యలు చేపట్టారు. ఈ ఘట నపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుం బ సభ్యులకు పోలీసులు సమాచా రం అందించారు. ఈ విషయం తెలి యడంతో కుటుంబ సభ్యులు కన్నీ రు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయు డు తీవ్ర దిగ్భ్రాంతి.. ఈ ఘటన పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రుల కు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. లారీ బోల్తాపడి తొమ్మది మంది మృత్యు వాత పడటంపై విచారం వ్యక్తం చే శారు. ఈ ప్రమాదానికి గల కారణా లను అధికారులను అడిగి తెలుసు కున్నారు. గాయపడిన వారికి మెరు గైన చికిత్స అందిస్తున్నామని అధి కారులు సీఎంకు తెలిపారు. రాజం పేట నుంచి రైల్వే కోడూరుకు కూలీ లు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధి కారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టి గుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీ లని తెలియడంతో సీఎం చంద్రబా బు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకర మని అన్నారు. మృతుల కుటుంబా లకు ప్రభుత్వం అండగా ఉంటుంద ని భరోసా ఇచ్చారు. ప్ర మాదంలో గాయపడిన వారికి నా ణ్యమైన వై ద్య చికిత్స అందించా లని సీఎం చంద్రబాబు అధికారుల ను ఆదేశించారు.

# దేవరకొండ ఆశ్రమ పాఠశాలలో విషాహారం



**ప్రజా దీవెన, నల్లగొండ :** నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముది గొండ గిరిజన ఆశ్రమ బాలికల పా ఠ శాలలో విషాద సంఘటన చోటు చే సుకుంది. ఆశ్రమ విషాహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురి కా వడ%శీ% తీవ్ర సంచలనం సృష్టించిం ది. బాలికల ఆశ్రమ పాఠశాలలో సు మారు 310 మంది విద్యార్థులు ఉ న్నారు. ఆదివారం రాత్రి విద్యార్థిను లకు అల్పాహారంగా పెసర గుగ్గిళ్ల ను పెట్టిన కొద్ది సేపటి తరువాత బ గారా, చికెన్ తో భోజనం పెట్టారు. రాత్రి భోజనం తిన్న తర్వాత పాఠ శాలలోని కొంతమంది బాలికలు క డుపునొప్పితో బాధపడుతూ విరే చనాలు అయ్యాయి. సోమవారం ఉదయం అల్పాహా రం గా పులిహోర వడ్డించారు. ఇది తి న్న అనంతరం 35 మంది విద్యార్థి నులు తీవ్రమైన కడుపు నొప్పి, విరే చనాలతో బాధపడుతుండడంతో ఆందోళన చెందిన టీచర్లు పాఠశాల ఏఎన్ఎం సాయంతో ముదిగొండ గ్రా మంలోని ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు చి కిత్స నిమిత్తం పంపించారు. ఈ క్రమంలో దేవరకొండ ప్రభుత్వ ఆ స్పత్రిలో 13 మంది, తూర్పుపల్లి పీహెచ్సీ 22 మందికి చేర్పించారు. ఈ రెండు ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన బాలికల ఆరోగ్యం నిల కడగా ఉందని వైద్యులు చెప్ప డంతో ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఫుడ్ పాయిజన్ వల్లే విద్యార్థినులు అస్వస్థత కు, గురైనట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న ఆర్డీఓ రమణారెడ్డి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని బాలికలను ప రామర్శించారు. అలాగే ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సందర్శించి వివరాలు తెలుసు కున్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

**భూపతి శ్రీనివాస్**



**శాలిగౌరారం :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పై గళం విప్పుతూ వారిని చైతన్య వంతం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి అమానుషమని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ ఉద్యమకారుడు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల బీసీ సంఘం నాయకుడు భూపతి శ్రీనివాస్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లన్న పై హత్యా యత్నం, కార్యాలయం ను విధ్వంసం చేయడం హేమమైన చర్య అని దీనిని ప్రతీ బీసీ ఉద్యమకారుడు ఖండించాలన్నారు. ఇక నుంచి మల్లన్న పై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. బీసీల తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య లో రాజకియకంగా ఎదుర్కోవాలి, తేల్చుకోవాలి తప్ప దాడులు చేయడం కాదన్నారు. ఎమ్మెల్సీ కవిత తన అనుచరులను ఉ సిగొల్పి బీసీ ముసుగులో మల్లన్న పై దాడి చేయించడం పిరికిపంద చర్య అన్నారు. మల్లన్న బీసీ ఉద్యమంతోనే నేడు తెలంగాణ లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ల ఫలాలు దక్కుతున్నాయాన్నారు. బీసీ ముఖ్య మంత్రి అయ్యేంత వరకు మల్లన్న ఉద్యమం ఆగదన్నారు.

# తుపాకీతో కాల్చుకుని సిఆర్పిఎఫ్ జవాన్ ఆత్మహత్య



**ప్రజా దీవెన, అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనంతపురం జి ల్లా కనగానపల్లి మండలం శివపు రం కొట్టాలకు చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ మురళి (30) తుపాకీతో కా ల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డా డు. ఈ మేరకు సోమవారం మ ధ్యాహ్నం కుటుంబ సభ్యులకు సమాచారం అందినట్టు తెలిసింది. ఏడు సంవత్సరాలుగా చత్తీస్ ఘడ్ లోని రాయపూర్ లో విధులు నిర్వ హిస్తున్న మురళికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మురళి అనంత పురంలో నివాసం ఉ ంటున్నాడు. వి ధుల కోసం వెళ్లిన మురళి ఈ ఘా తుకానికి పాల్పడటంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపో యారు.